షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 18 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

1st Year Happy Work Anniversary.

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

## ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో కీలక పరిణామం



**హైదరాబాద్ :** ఫార్ములా-ఈ రేసు కేసులో దర్యాప్తును అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) ముమ్మరం చేసింది. తెలంగాణ మున్సిపల్ శాఖ, ఫార్ములా-ఈ ఆపరేషన్స్ లిమిటెడ్ (ఎఫ్ఈవో)ల మధ్య జరిగిన ఒప్పందం, అందులో చోటు చేసుకున్న ఉల్లంఘనలపై అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలో గత నెలలో ఎఫ్ఈవో సీఈఓ ఆల్బర్టోకు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఇవాళ లండన్ నుండి వర్చువల్‌గా ఆల్బోర్టోను ఏసీబీ విచారిస్తోంది. విచారణలో భాగంగా సీజన్ 9 చెల్లింపులు , లెటర్ ఆఫ్ ఇంటెంట్, లాంగ్ ఫార్మ్ అగ్రిమెంట్ గురించి ఏసీబీ అధికారులు ఆల్బోర్టోను ప్రశ్నిస్తున్నారు.



## ప్రత్యేక హోల్డింగ్ జోన్లను ఏర్పాటు

- ఢిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట ఘటన... రైల్వే శాఖ కీలక నిర్ణయం
- అత్యధిక రద్దీ కలిగిన 60 స్టేషన్లలో శాశ్వత హోల్డింగ్ జోన్ల ఏర్పాటు
- స్టేషన్లలో రద్దీ నియంత్రణకు ఏఐని వినియోగించుకోనున్న రైల్వే శాఖ

# అర్హులందరికీ రేషన్ కార్డులు

- కొత్త రేషన్‌కార్డుల జారీ ఆపొద్దు
- కొత్త రేషన్ కార్డులు.. అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
- వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలి
- అందుకు అవసరసమైన ఏర్పాట్లను వెంటనే చేయాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో త్వరితగతిన ఈ ప్రక్రియను ప్రారంభించాలి
- గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా అవగాహన కల్పించాలి



హైదరాబాద్

తెలంగాణలో నూతన రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాల్సిందే అని సీఎం స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి... ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈరోజు (సోమవారం) సీఎం రేవంత్ రెడ్డి సివిల్స్ సప్లైస్ శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సివిల్ సప్లైస్‌కు సంబంధించిన ఉన్నతాధికారులతో పాటు ఆ శాఖ మంత్రి - మిగతా3లో

## కుంభమేళాలో కొనసాగుతున్న భక్తుల తాకిడి

- 52 కోట్ల మంది పుణ్య స్నానాలు
- ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళాకు రికార్డుస్థాయిలో భక్తులు
- జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా
- ఈ నెల 26 వరకు కొనసాగనున్న ఆధ్యాత్మిక కార్యక్రమం



## కాంగ్రెస్ నుంచే బీసీ ముఖ్యమంత్రి అవుతాడు



టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్.

- ఈ ఐదేళ్లు రేవంత్ రెడ్డే తెలంగాణకు సీఎంగా ఉంటారు
- ఏదో ఒక రోజు తెలంగాణ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రిని కూడా చూస్తాం

హైదరాబాద్

టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ఏదో ఒక రోజు కాంగ్రెస్ నుంచి ఒక బీసీ ముఖ్యమంత్రి అవుతాడన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. ఈ ఐదేళ్లు రేవంత్ రెడ్డే తెలంగాణకు సీఎంగా ఉంటారని వ్యాఖ్యానించిన మహేష్ గౌడ్.. ఏదో ఒక రోజు తెలంగాణ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రిని కూడా చూస్తామన్నాను. అది కూడా కాంగ్రెస్ నుంచే బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతాడని వ్యాఖ్యానించారు. అదే సమయంలో కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ ముస్లింలకు వ్యతిరేకంగా మాట్లాడటం కరెక్టా అని ప్రశ్నించారు మహేష్ గౌడ్. దశాబ్దాలు దేశంలో అధికారంలో - మిగతా3లో



సంకెళ్లతో మోదీ కార్టూన్..

## తమిళ వెబ్ పత్రికపై కేంద్రం వేటు

- భారతీయ వలసదారులకు సంకెళ్లు వేసి పంపుతున్న అమెరికా
- ట్రంప్ ముందు మోదీ సంకెళ్లతో కూర్చున్నట్టు కార్టూన్ ప్రచురించిన 'వికటన్'
- కేంద్ర సమాచార మంత్రికి ఫిర్యాదు చేసిన తమిళనాడు బీజేపీ చీఫ్

# కమలంలో అంతర్గత పోరు

బీజేపీలో మళ్లీ రచ్చ మొదలైందంటూ వార్తలు

అధ్యక్షుల నియామకంపై విమర్శలు పీక్ స్టేజ్‌కు చేరుకున్నాయి.

హైదరాబాధ్

తెలంగాణ బీజేపీలో మళ్లీ రచ్చ మొదలైందంటూ వార్తలు గుప్పుమంటున్నాయి. పార్టీలో సంస్థాగతంగా ఎన్నికలు నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా అధ్యక్షుల నియామకంపై విమర్శలు? పీక్ స్టేజ్‌కు చేరుకున్నాయి. మొదటి విడతలో 19 జిల్లాలకు అధ్యక్షులను నియమించిన కాషాయ పార్టీ? రెండో విడతలో నలుగురు పేర్లు ప్రకటించింది. దీంతో అధ్యక్షుల సంఖ్య 23కి చేరింది. మిగిలిన జిల్లాల్లో అధ్యక్ష ఎంపికను పెండింగ్‌లో పెట్టి ఊరిస్తూ వస్తోంది. అయితే అధ్యక్షుల ప్రకటనలో ఊరిస్తోందా.. లేక అనుకున్న వారికి ఇచ్చేందుకు యత్నాలా అనే వార్తలు గుప్పుమంటున్నాయి. తాజాగా ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలతో? ఆ వాదనలకు ఆజ్యం పోసినట్లు అయ్యిందనే కామెంట్స్ జోరుగా వినిపిస్తున్నాయిమహిళలకే పెద్దపీట వేస్తామంటూ ప్రేమ ఒలకబోసిన కమలం పార్టీ..ఇప్పటి వరకూ ప్రకటించిన 23 జిల్లాల అధ్యక్షుల్లో కేవలం ఒక్క మహిళకే అవకాశం ఇచ్చి..విమర్శలపాలవుతోంది. సంగారెడ్డి జిల్లా మినహాయిస్తే? హేమా హేమీలున్న జిల్లాలోనూ మహిళలకు.. ఒక్కరంటే.. ఒక్కరికీ కూడా - మిగతా3లో



## ఆ వ్యాఖ్యలతో మాకేంటి సంబంధం

- కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జి జై రాం రమేష్
- అది శామ్ పిట్రోడో వ్యక్తిగత అభిప్రాయం
- దానితో పార్టీకి సంబంధం లేదు
- శామ్ పిట్రోడో చేసిన వ్యాఖ్యలు పార్టీపై ఎటువంటి ప్రభావం చూపదు

### అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న

# మెట్ పల్లి ఎక్సైజ్ సిఐ ని వెంటనే సస్పెండ్ చేయాలి

**పార్టీ సీనియర్ నాయకులు ఖాజా అజీమ్**



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 17:** పజా సమస్యల పట్ల స్పందించకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న మెట్ పల్లి ఎక్సైజ్ సీఐ ప్రజలకు తలనొప్పిగా మారారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాజా అజీమ్ ధ్వజమెత్తారు. ఈ మేరకు సోమవారం పట్టణ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి ఎక్సైజ్ సిఐ గా బాధ్యతలు చేపట్టిన నుండి ప్రజలకు అందుబాటులో ఉండకుండా ప్రజలు తమ సమస్యల గురించి ఫోన్ చేసినా స్పందించకుండా, సదరు అధికారి విధి నిర్వాహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వైన్స్, బెల్ట్ షాపు ల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశాలు ఉన్నా.. స్థానిక ఎక్సైజ్ సిఐ మాత్రం ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని మండిపడ్డారు. వైన్స్, బెల్ట్ షాపు ల నుండి మామూళ్లు వసూలు చేయడం ఎక్సైజ్ అధికారికి అలవాటుగా మారిందని, నిబంధనలకు విరుద్ధంగా, బహిరంగంగా రోడ్డుపై కూర్చోబెట్టి మందు బాబులను ప్రోత్సహిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న ఇలాంటి ఎక్సైజ్ సిఐ ని పై అధికారులు తక్షణమే సస్పెండ్ చేయాలని లేదంటే భవిష్యత్తులో మహిళలతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు పట్టణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్ , మహమ్మద్ రైస్, మహమ్మద్ ముఖీం, కాంగ్రెస్ మాజీ టౌన్ ప్రెసిడెంట్ బర్ల వంశీ, తహసీన్, పాపేష్ తదితరులు పాల్గొన్నారు

### పసుపు క్వింటాలుకు

# 15 వేలు గిట్టుబాటు ధరను కల్పించాలి

**తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్**



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 17** :రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పసుపు పంటకు క్వింటాలుకు 15 వేల రూపాయలు గిట్టుబాటు ధరను కల్పించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. మెట్ పల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి పండించిన పసుపు పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పసుపు దిగుబడి తగ్గి తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు మానసిక ఆవేదనకు గురవుతుండగా దానికి తోడు ప్రస్తుత మార్కెట్ లో క్వింటాలుకు సగటు ధర 7 వేల రూపాయల నుండి 10,800 రుపాయల వరకు దాటని పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. చెమటోడ్చి పండించిన పసుపు పంటకు మార్కెట్లో ఆశించిన ధర అందని ద్రాక్ష గానే మిగిలిపోయిందని పెట్టుబడి కూడా రాని దయనీయ పరిస్థితులతో రైతులు కొట్టుమిట్టాడుతున్నందున ప్రభుత్వం మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని అన్నారు. పంట సాగుకు పెట్టిన పెట్టుబడులు రాకపోగా అప్పులే మిగులుతున్నందున పసుపు పంట సాగు నుండి రైతులు తప్పుకునే దుర్భర పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు దేశానికి వెన్నుముక అయినందున అలాంటి రైతు కష్టాలపాలు అయితే దేశం కన్నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రైతు సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తూ కనీస గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతుల జీవితాలతో చెలగాటమాడుతోందని ధ్వజమెత్తారు. పసుపు రైతులు ఒకవైపు దిగుబడి రాక గిట్టుబాటు ధర లేక సతమతమవుతుంటే కొందరు దళారులు నిట్టనిలువునా దోచుకుంటున్నారని తెలిపారు. పసుపు పంటకు గిట్టుబాటు ధర లేక ప్రతి ఏడాది ఏడాదికి సాగు విస్తీర్ణం క్రమేణా తగ్గుతోంఇదన్నారు.ప్రభుత్వ యంత్రాంగం మేలుకొని పసుపు పంటకు 15 వేల గిట్టుబాటు ధరను కల్పించేలా చర్యలు తీసుకోని పసుపు రైతులను ఆదుకోని న్యాయం చేయాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో రైతు ఐక్యవేదిక నాయకులు కొండ రవీందర్, రాధారపు దేవదాస్, తదితరులు పాల్గొన్నారు

## గొల్లపెల్లి మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ లో భ్రూణ హత్యలపై గర్భిణీలు, మహిళలకు అవగాహన



**షణ్ముఖ వెలుగు జగిత్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17:** రాష్ట్రంలో బేటి బచావో - బేటి పడావో కార్యక్రమం నేటికి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భ్రూణ హత్యలపై జగిత్యాల జిల్లా సఖి కేంద్రం ఉద్యోగి శారద స్థానిక మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భ్రూణ హత్యలపై పిసిపిన్డిటీ - 1994 లింగ నిర్ధారణ నిషేధ చట్టం ఉందని, భారతదేశంలో క్షీణిస్తున్న లింగ నిష్పత్తిని అరికట్టడానికే లింగ ఎంపిక పద్ధతులు, శిశువు గర్భంలో ఉన్నప్పుడే అబార్షన్ చేయడం., లింగ నిష్పత్తి తగ్గుదల, బాలికల సంక్షేమం. లింగ వివక్ష అంతం, బాలికల హక్కులపై అవగాహన కోసమే 2015 సం. నుండి బేటి బచావో - బేటి పడావో పథకం వచ్చిందని, మహిళల గర్భధారణ కు ముందు లేదా తర్వాత లింగ ఎంపిక పద్ధతులను ఉపయోగించడాన్ని నిషేధించారని, సెక్స్ సెలెక్టివ్ అబార్షన్ కోసం ప్రినేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్ దుర్వినియోగం కాకుండా నివారించడం, పిండం యొక్క లింగాన్ని నిర్ణయించే ఉద్దేశంతో ఏ ప్రయోగశాల లేదా కేంద్రం లేదా క్లినిక్ అల్ట్రా సోనోగ్రాఫితో సహా ఏదైనా పరీక్షలను నిర్వహించకూడదని, గర్భిణీ స్త్రీ కి లేదా ఆమె బంధువులకు పిండం యొక్క లింగ పద్ధతులు సంకేతాలు లేదా మరో పద్ధతి ద్వారా తెలియకూడదు సి. ఏ మీడియా ద్వారా గాని లింగ నిర్ధారణకు సంబంధించిన ప్రకటనలు తెలిసేందుకు ఎవ్వరికి అనుమతి లేదని వారికి వివరించారు జగిత్యాల జిల్లా తేజస్ ఫౌండేషన్ ట్రస్ట్ నిర్వహిస్తున్న 181, సఖి కేంద్రంలో అందించే ఐదు రకాల సేవలు గురించి వారికి వివరించారు., ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ జానకి, సూపర్వైజర్ జ్యోతి మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, కౌన్సిలర్ మానస అంగన్వాడీ టీచర్స్, కాలనీ మహిళలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పేట సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీలు చేసిన జిల్లా వైద్యాధికారి పెంచలయ్య



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 17:** సిరిసిల్ల జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ పెంచలయ్య ఎల్లారెడ్డి పేట సామాజిక ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు తగిన వైద్యసేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.వేసవి కాలంలో వడ దెబ్బతో వచ్చే రోగులకు తగిన వైద్యం సకాలంలో అందించాలని సూచించారు. సాధారణ ప్రసవాలు సంఖ్య పెంచేలా కృషి చేయాలని వైద్యులను,సిబ్బందిని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సమన్వయంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్యం సకాలంలో అందించాలని అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ కేటాయించిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి అట్టి పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఎల్లారెడ్డి పేట సామజిక ఆరోగ్య కేంద్రం లో అందిస్తున్న ఓపి మరియు ఐపి సేవలను పరిశీలించి ఆసుపత్రి



వైద్యులను,అరోగ్య కార్యకర్తలను సిబ్బందిని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ డాక్టర్ బాబు,ఆర్ ప్రదీప్,డాక్టర్ ఓంకార్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు. ?

## కాంట్రాక్టు ఉపాధ్యాయునికి పిఆర్టియు ఆధ్వర్యంలో సన్మానం



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండలం ప్రతినిధి ఫిబ్రవరి 17:** డీఎస్సీ 2008 సంవత్సరంలో మొదట ఎంపిక ఎస్జీటీ పోస్టుల్లో 30 శాతం పోస్టులు డిఎడ్ ఉన్న వారికే కేటాయించడంతో ఉద్యోగం కోల్పోయి న్యాయపరంగా 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత ప్రభుత్వ సానుకూల నిర్ణయం తో నాగసానిపల్లి పాఠశాలలో విధుల్లోకి చేరిన శ్రీనివాసులు ను పిఆర్టియు టిఎస్ శ్రీ రంగాపురం మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం కాంట్రాక్టు ఉపాధ్యాయుడు శ్రీనివాసులు పిఆర్టియు టిఎస్ సంఘ సభ్యత్వం తీసుకోవడం జరిగిందని పిఆర్టియు శ్రీరంగాపురం మండల అధ్యక్షులు వసంత పురం రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ నాయుడు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివశంకర్ యాదవ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి,ఐఈఆర్పి స్వామి పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్సై హరిప్రసాద్ రెడ్డి




**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 17:** పెబ్బేరు మండల కేంద్రంలోని స్థానిక పోలీసు స్టేషన్ లో సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు అయిదు ఫోన్ లను సీఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి వాటిని రికవరీ చేసి సోమవారం బాధితులకు ఎస్సై అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని, దీనిని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్‌లు, ఇతర వస్తువులు దొరికితే వాటిని సమీప పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని,అంతే కాని వాటిని తమ వద్ద ఉంచుకోవడం నేరమని తెలిపారు. ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు వారికి అందజేయడం తో ఎస్సై కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర రెడ్డి,సురేష్, బాధితులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు




**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 17:** ✓త పది ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని పెబ్బేరు మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు,పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి అన్నారు. బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం ప్రాత ముఖ్య ఆరోగ్య కేంద్రంలో పండ్లు బ్రెడ్డు లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన మహానేత కేసీఆర్ అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మెల్యే నుంచి కేంద్ర, రాష్ట్ర మంత్రులు, తెలంగాణకు రెండుసార్లు సీఎంగా పని చేశారని తెలిపారు. టిఆర్ఎస్ ను స్థాపించి బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేశారన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి ఫిబ్రవరి 17:** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవలే మరణించారు సైనిక్ పురి లోని వారి నివాసంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మరియు సోదరుడు వెంకట్ రెడ్డి నీలం రెడ్డి ల కుటుంబ సభ్యులని పరామర్శించిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి కుటుంబానికి ఆ భగవంతుడు గుండె ధైర్యాన్ని కల్పించాలని తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# ప్రయాణికుల అవస్థలను తీర్చేందుకే నూతన బస్సు సౌకర్యం కల్పించాం





:ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 17:** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ లోని డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయాల నుంచి నగరంలోని సికింద్రాబాద్ వరకు ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు (230డి) ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... డబుల్ బెడ్ రూం ఇళ్లలో నివసించే నిరుపేదలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని అదే విధంగా డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయాల నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే పోచంపల్లి డబుల్ బెడ్ రూం ఇళ్లకు గతంలోనే బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, తాజాగా నేడు దుండిగల్ డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయం వద్ద నుంచి సికింద్రాబాద్ కు బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు




వేడుకల్లో భాగంగా గృహ ప్రవేశాలు చేసిన పలువురు డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేసి పిల్లలకు పంచి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కను నాటిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 17:** దుందిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ డబుల్ బెడ్ రూం సముదాయాల వద్ద కేసీఆర్ జన్మదిన వేడుకల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టి లాంగ్ లీవ్ కేసీఆర్ అనే నినాదాల మధ్య కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో ఎంపీ జోగిని పల్లి సంతోష్ పిలుపు మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం వద్ద కేసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా చెట్టును నాటారు. మా సొంతింటి కలను నెరవేర్చిన మహా నేత కేసీఆర్ పుట్టిన రోజే మా గృహ ప్రవేశానికి అత్యంత శుభ సమయమని భావించి గృహ ప్రవేశం చేస్తున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రారంభించారు ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా గత పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పరిచి అభివృద్ధిలో "నా భూతో, నా భవిష్యత్" అనే విధంగా పాలన చేసిన మహానేత కేసీఆర్ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు జక్కుల కృష్ణా యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, మురళీ యాదవ్, మేడ్చల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జనని సంస్థ టాలెంట్ టెస్ట్ బ్రోచర్ ఆవిష్కరణ



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 17:** జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వి ఆర్ జూనియర్ కళాశాలలో ఈ నెల 25 న నిర్వహించబోయే టాలెంట్ టెస్ట్-2025 పరీక్షకు సంబంధించిన బ్రోచర్ ను సోమవారం ఆవిష్కరించారు. ఆలేరు పట్టణంలో శ్రీ రామకృష్ణ విద్యాలయం ఎవరెస్ట్ హైస్కూల్ ఏకశిల హై స్కూల్ ప్రగతి విద్యాలయం తదితర పాఠశాలల్లో బ్రోచర్లను అందజేశారు. ఈ సందర్భంగా జనని సంస్థ ఫౌండర్ చైర్మన్ మైదం భాస్కర్ మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ లో విజయం సాధించిన వారికి మూడు వేల పదహారు రూపాయలు మొదటి బహుమతి అందిస్తామని తెలిపారు. వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాఠశాల నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో జనని సంస్థ టాలెంట్ టెస్ట్ కన్వీనర్ కుంతావత్ కమలాకర్ అధ్యక్షుడు పేరపు ఆనంద్ సంస్థ సభ్యులు జూకంటి సిద్దులు జూకంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆలేరు బిజెపి నేతలు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 17:** నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఆలేరు నియోజకవర్గ ప్రబారి పడమటి జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ ప్రముఖ్ బొట్టు కృష్ణయ్య ఆధ్వర్యంలో సోమవారం ఉపాధ్యాయ ఓటర్లను కలిశారు. ఉపాధ్యాయ వృత్తిలో అపార అనుభవం కలిగిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి ఉపాధ్యాయుల హక్కులు సమస్యల పరిష్కారం కోసం పోరాడే క్రమంలో ముందు వరుసలో ఉండే వ్యక్తి అని ఓటర్లకు తెలిపారు. ఈనెల 27 న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. ఈ ప్రచారంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్ పట్టణ ప్రముఖ్ వడ్డే మాన్ నరేందర్ మండల కో-ఆర్డినేటర్ సుంకరి సృజన్ గౌడ్ పన్నా ప్రముఖ్ బడుగు జాంగిర్ సుక్కరాజు ఎలగల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆప్టిక్ లెన్స్(కంప్యూటరిస్డ్ టెస్టింగ్) ప్రారంభోత్సవం




**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 17:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 132 జీడిమెట్ల డివిజన్ పరిధి రాఘవేంద్ర కాలనిలో కుమార్ మరియు సాయి కిరణ్ నూతనంగా ఏర్పాటు చేసిన ఒప్టిక్ లెన్స్(కంప్యూటరిస్డ్ టెస్టింగ్) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఒప్టిక్ లెన్స్ ను ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, ప్రభాకర్ రెడ్డి, నార్ల కంటి దుర్గయ్య,పెద్దింటి సాయిలు, రవీందర్ రెడ్డి,సతీష్,సందీప్ గౌడ్,మహేష్ గౌడ్,షారుక్, అర్జున్,ఈశ్వర్,శివ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డ గూడూరులో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 71వ పుట్టినరోజు వేడుకలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండలం ప్రతినిధి జనవరి 17:**తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71 వ పుట్టినరోజు వేడుకలను అడ్డ గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మోత్కూర్ మండల కేంద్రానికి బయలుదేరి రామలింగేశ్వర ఆలయంలో కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పూలపల్లి జనార్దన్ రెడ్డి, దర్శనాల అంజయ్య, చిప్పలపల్లి మహేంద్ర, శ్రీరాముల అయోధ్య,చౌగాని సత్యం గౌడ్, పొన్నాల వెంకటేశ్వర్లు, నాగులపల్లి దేవగిరి, గజ్జెల్లి రవి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ సహాయంతో గొల్లపల్లి లో ఇళ్ల పై త్రివేణి సంగమ జలం

డ్రోన్ తో గ్రామంలో వర్షించిన పవిత్ర జలం

గొల్లపల్లి మాజీ వార్డు సభ్యులు దాసరి గణేష్ పూర్ణిమ దంపతుల వినూత్న ప్రయోగం




**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 17** ప్రయాగ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళ త్రివేణి సంగమ నదుల పవిత్ర జలం గొల్లపల్లి గ్రామం లోని ఇళ్లపై వర్షించింది .మహా కుంభమేళాకు తరలి వెళ్ళిన గ్రామానికి చెందిన వార్డు సభ్యులు దాసరి గణేష్ పూర్ణిమ దంపతులు గంగా,యమున ,సరస్వతి నదుల త్రివేణి సంగమ స్థానం అయిన ప్రయాగ రాజ్ లో 144 ఏళ్ల తర్వాత జరుగుతున్న మహా కుంభ మేళాలో పాల్గొని త్రివేణి సంగమ నదుల్లో స్నానాలు ఆచరించి అక్కడి మహాదేవుడిని దర్శించుకున్నారు. వారికి వచ్చిన వినూత్న ఆలోచనతో త్రివేణి సంగమం లోని పవిత్ర నదుల జలాలను 30 లీటర్ల వరకు గ్రామానికి తీసుకు వచ్చారు. ప్రయాగ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్ళే పరిస్థితి గ్రామస్థులకు అందరికీ లేక పోవడంతో గ్రామం లోని అన్ని ఇళ్ళను అట్టి పవిత్ర జలాలతో పావనం చేయాలని భావించిన గణేష్ దంపతులు డ్రోన్ సహాయంతో గ్రామంలోని అన్ని ఇళ్లపై,గ్రామంలో త్రివేణి సంగమ నదుల జలాలను వర్షింప చేశారు. మాజీ వార్డు సభ్యులు చేసిన ఈ వినూత్న ఆలోచనలకు వారిని గ్రామస్థులు అభినందించారు.

## నంది లింగేశ్వరుల విగ్రహాలు ప్రతిష్టాపన మహోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పలువురు నాయకులు




**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం ప్రతినిధి ఫిబ్రవరి 17:** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్వర్యంలో సోమవారం గ్రామ ప్రారంభంలో కోమటి కొండాపూర్,కోజన్ కొత్తూరు, ఎర్దండి మధ్య గల చౌరస్తా వద్ద నంది లింగేశ్వరుల విగ్రహాలను ఏర్పాటు కు శ్రీకారం చుట్టారు. గ్రామస్థులంతా భక్తి శ్రద్ధలతో గోదావరి నది జలాన్ని ఊరేగింపు గా తీసుకువచ్చి వేద మంత్రోచ్చారణ లతో హెూమ యాగాలతో నంది లింగేశ్వరులను ప్రతిష్టాపన చేశారు. గ్రామంలోని మాల కుల సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగగా నీరటి శంకర్ లతిక విగ్రహ దాతలుగా నిలిచారు.

కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పని ప్రారంభించిన 20 రోజుల్లో ప్రతిష్టాపన చేయడం మీ పట్టుదలకు నిదర్శనమని హరిజన సంఘం సభ్యులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మూడు విభాగాల అధ్యక్షులు నీరటి రత్నం, బట్టు రవి, భీమ రవి మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, గ్రామ నాయకులు కల్లెడ గంగాధర్,లక్కడి నర్సవ్వ , దాసరి చిన్న రాజన్న, సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 17:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశాలతో మహాదేవ్ పూర్ మండల కేంద్రంలోని చౌకిదార్ చౌరస్తాలో మహాదేవ్ పూర్ బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బొప్పాపూర్ లో ఉరివేసుకొని వ్యక్తి బలవన్మరణం




**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 17:**ఎల్లారెడ్డి పేట మండల రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో ఎరుకల కనకయ్య అనే వ్యక్తి ఇంట్లోని ఫ్యాన్ కు ఉరి పోసుకొని బలవన్మరణం చెందాడు మృతునికి భార్య లక్ష్మి, కుమారుడు నవీన్, కూతురు శ్రీలత లు ఉన్నారు. కనకయ్య మృతికి ఆర్థిక ఇబ్బందులే కారణమని అప్పులు తీరే మార్గం లేక మానసిక ఆందోళనతో జీవితం పై విరక్తి తో ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపినట్లు తెలిసింది. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎల్లారెడ్డి పేట పోలీసులు శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభు రాయుడి జాతర మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్







**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 17:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని భీమారం మండలం మన్నె గూడెం గ్రామంలో ప్రభు రాయుడి జాతర మహోత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు. ప్రభు రాయుడి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని వేడుకున్నారు మేడిపల్లి భీమారం మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన భీమారం విద్యార్థులు



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 17:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ భీమారం మండల కేంద్ర పాఠశాలలో చదువుతున్న అంతడుపుల శ్రీహర్ష కొత్తపల్లి హర్ష వర్ధన్ ఆడ కృష్ణ గుండేటి ప్రణీత్ జిల్లా మణి అమృత్ తొట్ల రిషివర్ధన్ పుప్పాల రఘువీర్ లు ఆల్ ఇండియా ఇంటర్ డిస్ట్రిక్ట్ జాతీయ స్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్ తెలియజేశారు . హైదరాబాద్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారని వ్యాయామ ఉపాధ్యాయుడు పెసరి తిరుమలేశ్ తెలిపారు .ఉపాధ్యాయులు సాదుల ప్రసాద్, నరుకుల శ్రీధర్, నజ్మా సాహేబా, ఎండి అఫ్సర్, కొప్పుల నరేందర్, కొక్కుల జయశ్రీ, నాగమల్ల రమేష్, మిన్నేని నీలిమ, చెరుకు సంధ్యారాణి, ఎస్తరు రాణీ, నవ్య మరియు గ్రామ మాజీ సర్పంచ్ చెక్కపల్లి అరుణ-రఘు, మాజీ ఎంపీటీసీ పల్లి అర్జున్ ఎఎపి చైర్మన్ డిండిగాల లావణ్య మాజీ ఉపసర్పంచ్ బసవరాజుల రాజు మాజీ ఎఎంసి చైర్మన్ నాంపల్లి లక్ష్మి-నర్సయ్య, గ్రామ ప్రజలు అభినందించారు

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండల ప్రతినిధి ఫిబ్రవరి 17:** శ్రీరంగాపురం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో శ్రీరంగాపురం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి,కేక్ కట్ చేసి,ఎమ్మార్వో కార్యాలయం ముందు చెట్లు నాటి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు, వ్యవసాయానికి సాయం చేసిన కారణ జన్ముడని,10 సంవత్సరాలు తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు కేసీఆర్ అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు ఆర్ వెంకటస్వామి, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు గౌడ్ నాయక్,సీనియర్ నాయకులు పృథ్వీరాజ్,సోషల్ మీడియా కన్వీనర్ పర్వతాలు,విష్ణు సాగర్,సింగిల్ విండో మాజీ చైర్మన్ సుదర్శన్ రెడ్డి,మాజీ సర్పంచ్ బక్కన్న, కో ఆప్షన్ నెంబర్ ఎండి ఆరిఫ్,మాజీ ఉపసర్పంచ్ శివసాగర్,మాజీ ఎంపిటిసి జలీల్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అర్జున్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోరుమల్లలో ఘనంగా కేసిఆర్ పుట్టినరోజు వేడుకలు





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండల ప్రతినిధి ఫిబ్రవరి 17:** తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసిఆర్ 71 వ జన్మదినం సందర్భంగా మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు ఆదేశాల మేరకు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేద పండితుడు ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద మొక్కలు నాటారు . ఇట్టి కార్యక్రమంలో మేడిపల్లి మండల మాజీ ఎంపిపి దొనకంటి ఉమాదేవి రాజ రత్నాకర్ రావు మేడిపల్లి మాజీ రైతు బంధు మండల అధ్యక్షుడు మిట్టపల్లి భూమా రెడ్డి తాజా మాజీ సర్పంచ్ ఈర్నాల సంపత్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు సల్లూరి నారాయణ గౌడ్ గుండ్ల పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రోడ్డ మల్లేష్,మాజీ ఎఎంసి డైరెక్టర్ ఎలేటి తిరుపతి రెడ్డి మైనార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ అజీమ్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు తాండ్ర మధు,గడ్డం జలేందర్, ఐలవేణి సాయి కుమార్, సావనపెల్లి శేఖర్,చిట్యాల రాజేందర్,సావనపెల్లి మనోజ్, ముదురు కోళ్ల శ్యామ్, మూడపెల్లి వినయ్,అయిత భూమన్న, లింగ శ్రీనివాస్,నల్ల మధు, ఉడుత వెంకటేష్, కొత్తూరి ప్రకాష్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## మల్లాపూర్ మండలంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 17:** తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71 వ జన్మదినం సందర్భంగా మండల వ్యాప్తంగా ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. వెంకట్రావు పేట గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేసీఆర్ పేర అభిషేకం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పూల మొక్కలు నాటారు. మండల కేంద్రంలో వ్యవసాయ క్షేత్రంలో మహిళా రైతులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మరల కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సింది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బండి లింగ స్వామి, ముద్దం శరత్ గౌడ్, సతీష్, యాదగిరి నర్సింగరావు కొడిమ్యాల రవి, మచ్చర్ల దశ రెడ్డి, మీనుగు చంద్రశేఖర్, ఆరె పెద్దిరెడ్డి, తోట శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, ఎండి హైమత్, ఎండి కాసిం, సార్ల రాజేశ్వర్, మేడారపు మహేష్, బోండ్ల ప్రవీణ్, చిన్నారెడ్డి, ముష్కి స్వామి, ఆర్య లింగారెడ్డి, కనుమల ఆశాలు, పెనుగుల నరేష్, అన్నపు చంద్రయ్య, అన్నపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు నిరంతర పర్యవేక్షణ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 17:** మహాదేవ్ పూర్ మండల కేంద్రంలోని క్వారీ లలో ఇసుక రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం మహాదేవ్ పూర్ మండలం బొమ్మా పూర్ ఇసుక క్వారీ తో పాటు కాటారం మండలం ముద్దుల పల్లి చెక్ పోస్ట్ ను ఎస్పి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా క్వారీలో గల ఇసుక నిల్వలపై ఆరా తీసి క్వారీ ఆఫీసులో ఉన్న రికార్డు పుస్తకాలను పరిశీలించారు క్వారీలో ఎటువంటి అక్రమాలకు పాల్పడిన జీరో బిల్లులు, డబుల్ ట్రిప్ అదనపు లోడ్ నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా తప్పుడు గమ్య స్థానం లాంటి ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో అనుమతి లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దాడులు నిర్వహిస్తోందని, ఇప్పటికే అనేక ప్రాంతాల్లో దాడులు చేసి, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పి తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ చట్టం, మైన్స్ అండ్ మినరల్స్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతంలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని, తెలిపారు. అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పి కిరణ్ ఖరే హెచ్చరించారు.

## యూత్ కాంగ్రెస్ శిక్షణా శిబిరంలో పాల్గొన్న పెంట ప్రణయ్ తేజ



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 17:** శంషాబాద్ లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులకు శంషాబాద్ లో మూడు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఢిల్లీ ప్రత్యేక బృందం శిక్షణ ఇస్తున్నారు ఈ నెల 16 నుంచి 18 వరకు తరగతులు కొనసాగుతాయని ఈ రోజు ముఖ్య అతిధి గా యూత్ కాంగ్రెస్ నేషనల్ ప్రెసిడెంట్ ఉదయ్ బాను నేషనల్ ఇంచార్జి కృష్ణ అల్లవారు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బీరం రాజేష్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు ప్రణయ్ తేజ జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షుడు వెంకటస్వామి ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షుడు అజయ్ ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్ ముధోల్ నియోజకవర్గ అధ్యక్షుడు మొహమ్మద్ షఫీ తదితరులు పాల్గొన్నారు